# జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, పశ్చిమ గోదావరి

## ఏలూరు వారి ఉత్తర్వులు

☎ 08812 226667

**ప్రస్తుత ఛైర్మన్ : శ్రీమతి సి.వి.రేణుక,** M.Sc., B.Ed., జిల్లా విద్యాశాఖాధికారి, ప॥గో॥జిల్లా, ఏలూరు.

**సర్క్యులర్ నెం. 1/ డి.సి.ఇ.బి./ 2019-20** **తేది. 08-07-2019**

## నూతన విద్యాసంవత్సర శుభాకాంక్షలు

2019 మార్చి నెలలో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా 93.29% ఫలితాలను సాధించుటలో 10వ తరగతి విద్యార్థులకు, జిల్లా అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ హృదయపూర్వక అభినందనలు తెలియజేయుచున్నది.

**2018-19 విద్యా సంవత్సరములో 10వ తరగతి ఇయర్ ప్లాన్, స్టడీ మెటీరీయల్, రివిజన్ టెస్ట్‌ల ప్రశ్నా పత్రాలు తయారు చేయుటకు సహకరించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు.**

అదే స్ఫూర్తితో నూతనోత్తేజాన్ని, ఉత్సాహాన్ని, సంతరించుకొని ఈ విద్యా సంవత్సరములో రాబోవు మార్చిలో జరుగు పబ్లిక్ పరీక్షలలో ఉన్నత విద్యా ప్రమాణాలతోబాటు మరింత మంచి ఫలితాలను సాధించి మన విద్యాశాఖకు మంచి పేరు తెచ్చి జిల్లా కీర్తిని ఇనుమడింప చేస్తారని ఆశిస్తున్నాము.

అందుకు అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరములో స్వయంగా పాఠశాలల సంస్థాగత ప్రణాళిక కనీస విద్యాకార్యక్రమాన్ని రూపొందించి 2019-20 విద్యా సంవత్సరములో ప్రారంభం నుండే ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో అమలు పరచుకొనవలెను.

**2019-20** విద్యా సంవత్సరంలో తాత్కాలిక సెలవులు పట్టిక, ఎకడమిక్ కేలండర్ అన్ని పాఠశాలలకు ఈ లెటర్ ద్వారా పంపడం జరిగింది.

మన విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు విద్యా ప్రణాళికలను, కనీస విద్యాకార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలుపరచి, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఉన్నత విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేయవలసినదిగా కోరడమైనది.

**2019 -20 విద్యా సంవత్సరములో 31- 8 -2019 నాటికి 6వ నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య ఆధారంగా "Strength Particulars" ప్రోఫార్మ పూర్తి చేసిన ఒక కాపీకి మీ పాఠశాల యొక్క గుర్తింపు ఉత్తర్వులు కూడా జతపరిచి ది. 05-08-2019 నాటికి D.C.E.B. కార్యాలయానికి పంపాలి. ఒక కాపీని తమ కార్యాలయంలో ఉంచుకోవాలి. మరొక కాపీని మీ పర్యవేక్షణ అధికారికి సమర్పించవలెను.**

**టి.సి. పుస్తకము కొరకు తప్పనిసరిగా మీ పాఠశాల యొక్క గుర్తింపు ఉత్తర్వులు జతపరచవలెను. ప్రభుత్వ/ జిల్లా పరిషత్/ మున్సిపల్/ ఎయిడెడ్ పాఠశాలలకు పుస్తకము ఒక్కంటికి రూ.260/- మరియు అన్ ఎయిడెడ్ పాఠశాలలకు రూ.360/-లు చొప్పున సెక్రెటరీ, డి.సి.ఇ.బి., పశ్చిమ గోదావరి జిల్లా.**

**ఎస్.బి.ఐ, ఏలూరు వారి అక్కౌంట్ నెం.10616169919 నకు జమ చేసి, ఆ కౌంటర్ రశీదుపై ప్రధానోపాధ్యాయులు సంతకం చేసి కవరింగ్ లెటర్‌తో సంబంధిత ఉప విద్యాశాఖాధికారి వారి కార్యాలయము వారిని సంప్రదించవలెను.**

6 నుంచి 8వ తరగతి వరకు ఆర్.టి.ఇ. చట్ట ప్రకారము ప్రభుత్వ, జిల్లా ప్రజాపరిషత్, మున్సిపాలిటి, ట్రైబల్ మరియు ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థుల నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయరాదు.

9 నుంచి 10 తరగతుల విద్యార్థులకు జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ పరీక్షల ప్రశ్నా పత్రముల కొరకు ప్రభుత్వ, జిల్లా ప్రజాపరిషత్, మున్సిపాలిటి, ట్రైబల్, మరియు ఎయిడెడ్ పాఠశాలలు విద్యార్థుల నుండి వసూలు చేయు ఫీజులు స్పెషల్ ఫీ ఫండ్ కు సంబంధము లేకుండా అదనముగా ప్రతి విద్యార్థి వద్ద నుండి కంట్రీబ్యూషన్ ఈ క్రింది పట్టిక ప్రకారము వసూలు చేసి జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ వారికి చెల్లించవలయును.

అన్ ఎయిడెడ్ పాఠశాల 6వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు ఈ క్రింది పట్టిక ప్రకారము రుసుము చెల్లించవలెను.

**ప్రశ్నాపత్రముల రుసుము వివరములు**

| నెం. | తరగతి | యాజమాన్యం | రుసుము |
|---|---|---|---|
| 1 | 9 మరియు 10వ తరగతికి | ప్రభుత్వ/ జిల్లాపరిషత్ ఎయిడెడ్/ మున్సిపాలిటి/ ట్రైబల్ | రూ.70/- |
| 2 | 6 నుండి 8వ తరగతికి | అన్ ఎయిడెడ్/ సోషల్ వెల్ఫేర్/ ట్రైబల్ గురుకుల పాఠశాల/ బి.సి. వెల్ఫేర్ | రూ.100/- |
| 3 | 9 మరియు 10వ తరగతికి | అన్ ఎయిడెడ్/ సోషల్ వెల్ఫేర్/ బి.సి. వెల్ఫేర్ | రూ.120/- |

సంచాలకులు పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల ప్రకారము జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల పరిధిలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జనరల్ తెలుగు బదులుగా కాంపోజిట్ తెలుగు (60 మార్కులు), కాంపోజిట్ సంస్కృతము (20 మార్కులు) బోధించుట జరిగినట్లయితే ఈ క్రింది విధంగా అనుమతి పొందవలెను.

1. 8వ తరగతికి జిల్లా విద్యాశాఖాధికారుల నుండి అనుమతి పొందలెను.
2. 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు కమీషనర్, పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి అనుమతి పొందలెను.

2019-20 సంవత్సరములకు సంబంధించిన ఉన్నత పాఠశాలల విద్యావిషయక క్యాలండర్‌ను మీ సంబంధిత ఉప విద్యాశాఖాధికారులు/ మండల విద్యాశాఖాధికారుల ఈ-మెయిల్ నుండి డౌన్లోడ్ చేసుకోవలసినదిగా ప్రధానోపాధ్యాయులకు సూచించడమైనది మరియు జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్www.deowg.com నుండి కూడా డౌన్లోడ్ చేసుకోనవచ్చును. ఉన్నత పాఠశాలల విద్యావిషయక క్యాలండెర్ సిలబస్ ప్రకారమే నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక పరీక్షలు నిర్వహించబడును.

జిల్లాలోని అన్నీ యాజమాన్యముల పరిధిలో గల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థుల సంఖ్యా వివరములు (తరగతి వారీగా) మరియు కాంట్రిబ్యూషన్ 05-08-2019లోగా జిల్లా కామన్ ఎక్జమినేష్ బోర్డ్ వారికి బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి తగు రశీదు పొంది 10వ తరగతి నామినల్ రోల్స్‌ను సమర్పించు సమయమున ఉప విద్యాశాఖాధికారి వారికి రశీదు చూపించవలయును.

జిల్లాలోని ప్రభుత్వ/ జిల్లా పరిషత్/ మున్సిపల్/ ఎయిడెడ్/ ట్రైబల్/ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యల పరిధిలో గల 9 మరియు 10వ తరగతుల ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.3/-ల చొప్పన మరియు అన్ ఎయిడెడ్ పాఠశాలల 6 నుండి 10వ తరగతి విద్యార్థుల నుండి రూ. 3/-ల చొప్పన కలెక్ట్‌చేసి సంబంధిత జోనల్ క్రీడా అధ్యక్ష ,కార్యదర్శులకు చెల్లించి తగు రశీదు పొంది 10వ తరగతి నామినల్ రోల్స్‌ను సమర్పించు సమయమున ఉపవిద్యాశాఖాధికారి వారికి రశీదు చూపించవలయును.

జిల్లాలోని ప్రతి పాఠశాల ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థచే నిర్వహించబడు పరీక్షలు, పనిదినములు షెడ్యూల్ ప్రకారము తప్పనిసరిగా నిర్వహించవలెను. లేనిచో ఆ పాఠశాల గుర్తింపు రద్దు పరచబడును.

మీకు పంపిన "స్ట్రెంత్ పర్టిక్యులర్స్" ప్రోఫార్మా పూర్తిచేసి, దానితో పాటు ప్రశ్నా పత్రములు కొరకు మీరు చెల్లించవలసిన మొత్తము సొమ్మును "సెక్రటరీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, ఏలూరు" వారి పేరుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / ఎస్.బి.ఐ., ఏలూరు నందు చెల్లించబడే విధంగా క్రాస్డ్ డి.డి. తీసుకొని 05-08-2019 తేదీలోగా ది. సెక్రటరీ, డి.సి.ఇ.బి., జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము, ఏలూరు - 534 006, పశ్చిమ గోదావరి జిల్లా, చిరునామాకు పంపవలసినదిగా కోరుచున్నాము. పూర్తి సొమ్మును చెల్లించవలెను.

## జిల్లాలో ప్రశ్న పత్రముల పంపిణీ కేంద్రములు

1. కె.పి.డి.టి. ఉన్నత పాఠశాల, అశోక్ నగర్, ఏలూరు.
2. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, భీమడోలు.
3. ప్రభుత్వ ఉన్నత పాఠవాల, చింతలపూడి.
4. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగారెడ్డిగూడెం.
5. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, గోపాలపురం
6. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొవ్వూరు.
7. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిడదవోలు.
8. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, తాడేపల్లిగూడెం.
9 జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, తణుకు.
10. యస్.వి.జి. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మార్టేరు.
11. యం.యం.కె.యన్.మున్సిపల్ ఉన్నత పాఠశాల, పాలకొల్లు.
12. టైలర్ ఉన్నత పాఠశాల, నర్సాపురం.
13. డి.ఎన్.ఆర్. ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, భీమవరం
14. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, జీలుగుమిల్లి.
15. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, నిడమర్రు.

పై ప్రశ్న పత్రముల పంపిణీ కేంద్రం వద్ద నుండి పరీక్షలకు ఒక రోజు ముందుగా ప్రశ్న పత్రములు తీసుకొనవలయును. ప్రశ్న పత్రములు మీ పాఠవాల విద్యార్థి సంఖ్య ఆధారముగా సరిచూసుకొని తగ్గినచో కార్యదర్శి వారిని సంప్రదరించగలరు.

జిల్లా ఉమ్మడి పరీక్షల సంస్థ కార్యాలయము మధ్యాహ్నము 3 గంటల నుండి 6 గంటల వరకు పనిచేయును.

(వడ్లపట్ల మురళీకృష్ణ)
కార్యదర్శి, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ &
ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
సత్రంపాడు, ఏలూరు మండలం - 534 007., ప.గో.జిల్లా

(సి.వి. రేణుక)
ఛైర్మన్, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, &
జిల్లా విద్యాశాఖాధికారి, ప.గో.జిల్లా,
ఏలూరు - 534 006.

ఈ పత్రితో **2019-20** విద్యా సంవత్సరపు తాత్కాలిక సెలవులు పట్టిక, ఎకడమిక్ క్యాలెండర్ మరియు స్ట్రెంత్ పర్టీక్యులర్స్ ప్రోఫార్మాలను జిల్లాలోని ప్రాజెక్టు ఆఫీసర్, రాజీవ్ విద్యా మిషన్‌కు, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., కె.ఆర్.పురంలకు, ఉప విద్యాశాఖాధికారులకు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్‌కు, మున్సిపల్ కమిషనర్లకు, మండల విద్యాశాఖాధికారులకు, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ సభ్యులకు మరియు ఉన్నత & ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపడమైనది.

# జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, పశ్చిమ గోదావరి, ఏలూరు

## 2019 - 2020 విద్యా సంవత్సరం తాత్కాలిక సెలవుల పట్టిక

☎ 08812 226667

| వ.నెం. | నెల | తేది | వారము | సందర్భము | సెలవులు | మొత్తం సెలవులు | పని దినముల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| **1.** | **వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభం 12-06-2019 బుధవారం** | | | | | | |
| 2. | జూన్ 2019 | | | ఆదివారములు | 03 | 03 | 16 |
| 3. | జూలై 2019 | 13-07-2019 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | | | ఆదివారములు | 04 | 05 | 26 |
| 4. | ఆగష్టు 2019 | 10-08-2019 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | 12-08-2019 | సోమవారం | బక్రీద్ | 01 | | |
| | | 15-08-2019 | గురువారం | స్వాతంత్ర్య దినోత్సవం | 01 | | |
| | | 23-08-2019 | శుక్రవారం | శ్రీ కృష్ణాష్టమి | 01 | | |
| | | | | ఆదివారములు | 04 | 08 | 23 |
| 5. | సెప్టెంబర్ 2019 | 02-09-2019 | సోమవారం | వినాయక చవితి | 01 | | |
| | | 10-09-2019 | మంగళవారం | మొహరం | 01 | | |
| | | 14-09-2019 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | | | ఆదివారములు | 04 | | |
| | | | | దసరా సెలవులు | 03 | 11 | 20 |
| | **ది. 28-09-2019 శనివారం నుండి 09-10-2019 బుధవారం వరకు దసరా సెలవులు పాఠశాల పునఃప్రారంభం 10-10-2019 అనగా గురువారం** | | | | **12** | | |
| 6. | అక్టోబర్ 2019 | | | దసరా సెలవులు | 09 | | |
| | | 12-10-2019 | | రెండవ శనివారం | 01 | | |
| | | | | ఆదివారములు | 03 | 13 | 18 |
| 7. | నవంబర్ 2019 | 09-11-2019 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | | | ఆదివారం | 04 | 05 | 25 |
| 8. | డిసెంబర్ 2019 | 14-12-2019 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | 25-12-2019 | బుధవారం | క్రిస్టమస్ | 01 | | |
| | | | | ఆదివారములు | 05 | 07 | 24 |
| | **మిషనరీ పాఠశాలలకు 24-12-2019 నుండి 01-01-2020 వరకు క్రిస్టమస్ సెలవులు. పాఠశాల పునఃప్రారంభం 02-01-2020 అనగా సోమవారం** | | | | **08** | 13 | మిషనరి స్కూల్స్ 18 |
| 9. | జనవరి 2020 | 11-01-2020 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | 14-01-2019 | మంగళవారం | భోగి | 01 | | |
| | | 15-01-2019 | బుధవారం | సంక్రాంతి | 01 | | |
| | | 16-01-2019 | గురువారం | కనుమ | 01 | | |
| | | 17-01-2019 | శుక్రవారం | ముక్కనుమ | 01 | | మిషనరి స్కూల్స్ |
| | | | | ఆదివారములు | 04 | **09** | **22** |
| | **ది. 10-01-2020 గురువారం నుండి 20-01-2020 సోమవారం వరకు సంక్రాంతి సెలవులు. పాఠశాల పునఃప్రారంభం 21-01-2020 అనగా మంగళవారం** | | | | **11** | | |
| | | | | ఆదివారములు | 02 | 13 | 18 |
| 10. | ఫిబ్రవరి 2020 | 08-02-2020 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | 21-02-2020 | శుక్రవారం | మహాశివరాత్రి | 01 | | |
| | | | | ఆదివారములు | 04 | 06 | 23 |
| 11. | మార్చి 2020 | 09-03-2020 | సోమవారం | హోలీ | 01 | | |
| | | 14-03-2020 | శనివారం | రెండవ శనివారం | 01 | | |
| | | 25-03-2020 | బుధవారం | ఉగాది | 01 | | |
| | | | | ఆదివారములు | 05 | 08 | 23 |
| 12. | ఏప్రిల్ 2020 | 02-04-2020 | గురువారం | శ్రీరామ నవమి | 01 | | |
| | | 10-04-2020 | శుక్రవారం | గుడ్ ఫ్రై డే | 01 | | |
| | | 14-04-2020 | మంగళవారం | డా॥అంబేద్కర్ జయంతి | 01 | | |
| | | | | ఆదివారములు | 03 | 06 | 17 |
| | | | | **మొత్తం పని దినముల సంఖ్య** | | = | **233** . |

(త్రిప్పి చూడుము)

గమనిక :

1. పాఠశాలను యూనిట్‌గా తీసుకొని పైన తెలిపిన సెలవులుతోపాటు 5 ఐచ్చిక సెలవులను క్యాలెండర్ ఇయర్‌లో వాడుకోవలెను.

2. 3 డిస్క్రిష్నెనరీ (స్థానిక సెలవులు) ఆయా స్థానిక పండుగలను అకడమిక్ క్యాలెండర్ ఆధారంగా వాడుకొనవచ్చును.

3. పై రెండు రకాల సెలవులను వాడుకునే ముందు సంబంధిత పర్యవేక్షణాధికారి యొక్క పూర్వానుమతిని విధిగా పొందవలెను.

4. పాఠశాలలు పనిదినములు ఎట్టిపరిస్థితిలోను 220 రోజులు తగ్గకుండా విధిగా ప్రధానోపాధ్యాయులు భాధ్యత వహించవలెను.

5. శ్రీరామనవమి, ఉగాది, మొహర్రం దినములకు ప్రభుత్వము ప్రకటించిన రోజున శెలవు ఇవ్వబడును.

6. సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు ఈ తాత్కాలిక సెలవుల పట్టిక నందు అవసరమైన మేర మార్పులు చేయబడును.

ది. 15-03-2020 నుండి ఒంటిపూట బడులు ఉదయం గం. 8-00ల నుండి మధ్యాహ్నం గం. 12-30ని॥ల వరకు మరియు యస్.యస్.సి. పరీక్షలు ఉన్న పాఠశాలలు మధ్యాహ్నం గం. 1-30ని॥ల నుండి సాయంత్రం గం. 5-00ల వరకు నిర్వహించవలెను. ది. 24-04-2020నుండి 11-06-2020 వరకు పాఠశాలకు వేసవి సెలవులు. ది. 12-06-2020 పాఠశాలలు పునఃప్రారంభమగును.

**కార్యదర్శి, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ &**
**ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,**
**సత్రంపాడు, ఏలూరు మండలం - 534 007., ప॥గో॥జిల్లా**

**ఛైర్మన్, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, &**
**జిల్లా విద్యాశాఖాధికారి, ప॥గో॥జిల్లా,**
**ఏలూరు - 534 006.**

---

ఈ పత్రితో 2019-20 విద్యా సంవత్సరపు తాత్కాలిక శెలవుల పట్టిక ఎకడమిక్ క్యాలెండర్ మరియు స్ట్రెంగ్త్ పర్టికులర్స్ ప్రొఫార్మలను జిల్లాలోని ప్రాజెక్ట్ ఆఫీసర్, రాజీవ్ విద్యా మిషన్‌కు, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., కె.ఆర్.పురం లకు ఉప విద్యాశాఖాధికారులకు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్‌కు, మున్సిపల్ కమీషనర్లకు, మండల విద్యాశాఖాధికారులకు, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ సభ్యులకు మరియు ఉన్నత & ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపడమైనది.

# DISTRICT COMMON EXAMINATION BOARD

## WEST GODAVARI, ELURU. ☎ 08812 226667

STRENGTH PARTICULARS FOR THE SAMMETIVE EXAMINATIONS 2019-20

**Name of the School & Adderss** :

**(Full Address)**

**Name of the School complex** :

**ZP / Govt / Mpl / Aided / TW / Un Aided**

**U - DISE Code :**

**Name of the Head Master** :

**School Ph. No.:**

**School Recog. No.** :

**H.M Phone No.:**

**upto year (Copy Enclose)**

**H.M. E-mail ID :**

**Mandal** :

**PIN No.** : 5 3 4 _ _ _

**Name of the Distributing Centre** :

**Name of the Inspecting Officer Divn : ELURU / T.P.GUDEM / KOYYALAGUDEM / TANUKU / BHIMAVARAM / ITDA K.R. PURAM**

| | Name of the Subject | | VI Class | VII Class | VIII Class | IX Class | X Class | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | Boys | Girls | Total |
| 1. | Telugu | | | | | | | | |
| 2. | Hindi | | | | | | | | |
| 3. | English | | | | | | | | |
| 4. | Mathematics | తెలుగు మీడియం | | | | | | | |
| | | ఇంగ్లీష్ మీడియం | | | | | | | |
| 7. | General Science | తెలుగు మీడియం | | | | | | | |
| | | ఇంగ్లీష్ మీడియం | | | | | | | |
| 8. | Social Studies | తెలుగు మీడియం | | | | | | | |
| | | ఇంగ్లీష్ మీడియం | | | | | | | |
| 9. | Comp. Telugu | | | | | | | | |
| 10. | Comp. Sanskrit | | | | | | | | |
| 11. | Main Language Sanskrit | | | | | | | | |
| 12. | Urdu-First Language | | | | | | | | |

**(ఈ-మెయిల్ ఐ.డి. విడి విడి అక్షరములలో యధావిధముగా వ్రాయవలెను. క్యాష్ / చెక్‌లు తీసుకొనబడవు. తప్పనిసరిగా డి.డి. తీయవలెను.)**

**Amount Paid Rs** :

**D.D. No.** :

**Date** :

**Name of the Bank:**

***Signature of the Headmaster***

.................................................

**West Godavari Dist.,**

# జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, పశ్చిమ గోదావరి

## తాత్కాలిక విద్యా విషయక క్యాలెండర్ 2019 - 2020

☎ 08812-226667

| | | |
|---|---|---|
| **మొదటి ఫార్మేటివ్ టెస్ట్** | : | ది. **27-07-2019** నుండి **31-07-2019** వరకు ఫార్మేటివ్ టెస్ట్ నిర్వహించి 1 నుండి 10వ తరగతి విద్యార్థుల మూల్యాంకనం వివరాలను పాఠశాల రికార్డు నందు నమోదు చేయవలెను. |
| **రెండవ ఫార్మేటివ్ టెస్ట్** | : | ది. **24-09-2019** నుండి **27-09-2019** వరకు ఫార్మేటివ్ టెస్ట్ నిర్వహించి 1 నుండి 10వ తరగతి విద్యార్థుల మూల్యాంకనం వివరాలను పాఠశాల రికార్డు నందు నమోదు చేయవలెను. |
| **రివిజన్ టెస్ట్-1** | : | ది.**14-10-2019** నుండి **16-10-2019**వ తేదీ వరకు 10వ తరగతి విద్యార్థులకు రివిజన్ టెస్ట్-1 పరీక్షలు నిర్వహించవలెను. |
| **మొదటి సమ్మేటివ్ టెస్ట్** | : | **1** నుండి **5** వ తరగతి విద్యార్థులకు **13-11-2019** నుండి **16-11-2019** వరకు<br>**6** నుండి **10** వ తరగతి విద్యార్థులకు **01-11-2019** నుండి **16-11-2019** వరకు |
| **మూడవ ఫార్మేటివ్ టెస్ట్** | : | ది. **18-12-2019** నుండి **21-12-2019** వరకు ఫార్మేటివ్ టెస్ట్ నిర్వహించి 1 నుండి 10వ తరగతి విద్యార్థుల మూల్యాంకనం వివరాలను పాఠశాల రికార్డు నందు నమోదు చేయవలెను. |
| **రివిజన్ టెస్ట్-2** | : | ది.**29-01-2020** నుండి **31-01-2020** వరకు **10** వ తరగతి విద్యార్థులకు రివిజన్ టెస్ట్-2 నిర్వహించవలెను. |
| **నాల్గవ ఫార్మేటివ్ టెస్ట్** | : | ది. **19-02-2020** నుండి **22-02-2020** వరకు ఫార్మేటివ్ టెస్ట్ నిర్వహించి 1 నుండి 10వ తరగతి విద్యార్థుల మూల్యాంకనం వివరాలను పాఠశాల రికార్డు నందు నమోదు చేయవలెను. |
| ప్రీ పబ్లిక్ | : | ది.**02-03-2020** నుండి **09-03-2020** వరకు **10** వ తరగతి విద్యార్థులకు ప్రీ పబ్లిక్ నిర్వహించవలెను. |
| **రెండవ సమ్మేటివ్ టెస్ట్** | : | **1** నుండి **5** వ విద్యార్థులకు ది.**18-04-2020** నుండి **21-04-2020** వరకు నిర్వహించబడును.<br>**6** నుండి **9** వ తరగతి విద్యార్థులకు ది. **06-04-2020** నుండి **21-04-2020** వరకు నిర్వహించబడును. |

1. ఫార్మేటివ్ పరీక్ష పేపర్లను ఉపాధ్యాయులే తయారు చేసుకోవాలి. 1 నుండి 9వ తరగతులకు సి.సి.ఇ. మోడల్‌లో ప్రశ్నా ప్రతములు తయారు చేసుకొనవలెను. అన్‌ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు ఫార్మేటివ్ మరియు సమ్మేటివ్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించవలెను.
2. రోజుకు రెండు సబ్జెక్టులకంటే ఎక్కువ ఫార్మేటివ్ పరీక్షలను నిర్వహించరాదు. 10వ తరగతికి మాత్రమే ఫార్మేటివ్ మరియు రివిజన్ టెస్ట్ ప్రశ్నాపత్రములు అన్ని యాజమాన్య పాఠశాలలకు డి.సి.ఇ.బి ద్వారా సప్లై చేయబడును. అన్‌ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యాలు తప్పని సరిగా డి.సి.ఇ.బి. ప్రశ్నాపత్రములతో పరీక్షలు నిర్వహించవలెను.
3. 1 నుండి 5వ తరగతి వరకు అన్ని యాజమాన్యాల ప్రాథమిక పాఠశాలలో పైన సూచించిన తేదీలలోనే సంబంధిత పరీక్షలు నిర్వహించు విధంగా జిల్లాలోని యం.ఈ.ఓలు అందరూ తగిన చర్యలు తీసుకొనవలెను.
4. విద్యార్థి ప్రగతిని సబ్జెక్టులవారీగా తల్లిదండ్రుల సమావేశంలోనూ, పాఠశాల కమిటీ సమావేశంలోనూ, పాఠశాల కమిటీ సమావేశంలోనూ చర్చించాలి.
5. గైడ్స్ మొ॥లగు వాటిని పూర్తిగా నిషేదించవలెను. వాటిపై ఆధారపడకుండా విద్యార్థులను సృజనాత్మకతను వెలికితీసేలాగా ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలి.
6. పాఠ్య పుస్తకాలలో ఇవ్వబడిన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ, చర్చ, సంభాషణ, తర్కం, మొ॥వాటికి అవకాశం కల్పించాలి. ఇతర పుస్తకాలు కూడా చదివే విధంగా ప్రోత్సాహించాలి.
7. విద్యార్థులచే నోట్సులు, ప్రాజెక్టు వర్కులు చేయిస్తూ వాటికి తగిన మార్కులు కేటాయించాలి.
8. ప్రతీ మూల్యాంకనము తరువాత ప్రతి విద్యార్థి సంబంధిత గ్రేడులను నమోదు రిజిష్టర్ నందు పొందుపర్చవలెను.
9. పర్యవేక్షణ కమిటీ సభ్యులు పాఠశాలను పరిశీలనకు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులను చూపించవలెను.
10. 1నుండి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులకు సి.సి.ఇ పద్దతిలో గ్రేడులను గుర్తించి, వారికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక అమలుపరచాలి.
11. ప్రతీ సబ్జెక్టు నందు ప్రతి యూనిట్ బోధన పూర్తి అయిన వెంటనే ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు సొందతముగా తయారు చేసిన ప్రశ్నా పత్రాలతో మూల్యాంకన చేయు విధంగా అందరు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించవలెను.
12. 10వ తరగతి విద్యార్థులకు డిశంబరు మూడవ వారం నాటికి, అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి కావలెను.
13. 10వ తరగతి విద్యార్థులకు పాఠశాలయొక్క పరిస్థితుల బట్టి జూలై మాసం నుండి అదనపు తరగతులు నిర్వహించవలెను. సి.డి గ్రేడు విద్యార్థులకు ప్రతీరోజు సా॥గం.4-45ని॥ల నుండి గం.5-45ని॥ల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడును.
14. నూతన పాఠ్యపుస్తకాలను సరిగా వినియోగించడానికి అవసరమైన గ్రంధాలయ పుస్తకాలు, ప్రయోగశాల సామాగ్రి, మ్యాప్‌లు, గ్లోబులు, అట్లాస్‌లు మొదలగు వాటిని ఆయా పాఠశాలలు సమకూర్చుకునేలా చూడాలి. ఇప్పటికే పాఠశాలల్లో ఉన్న సామాగ్రిని పాఠశాలలు ప్రారంభంకాగానే పరిశీలించి సిద్ధం చేసుకొని ఉంచుకోవాలి. వీటిని బోధనాభ్యసన ప్రక్రియల సందర్భోచితంగా ఉపయోగించేలా చర్యలు చేపట్టాలి.
15. 1 నుండి 8వ తరగతి వరకు బోధించు ఉపాధ్యాయులకు సబ్జెక్ట్ కాంప్లెక్స్ తేదీలను సర్వశిక్షా అభియాన్ వారు ప్రతిపాదించిన తేదీలలో నిర్వహించాలి.
16. సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు ఈ తాత్కాలిక విద్యా విషయక క్యాలెండర్ నందు అవసరమైన మేర మార్పులు చేయబడును.
17. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు అన్ని ఫార్మెటివ్ మరియు సమ్మెటివ్ పరీక్షల మూల్యాంకనం ఫలితాలను సి.యస్.ఈ వెబ్‌సైట్ నందు విధిగా నమోదు చేయవలెను.
18. 6 నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల సహపాఠ్యాంశ మార్కులను విధిగా రికార్డునందు నమోదు చేయవలెను.
19. 6 నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల మార్కుల గ్రేడింగులను జి.ఒ.నెం.82 ప్రకారము గ్రేడింగ్‌ను పాటించవలెను.
20. ప్రభుత్వ ఆదేశాల మేరకు 10వ తరగతి విద్యార్థులను ఏ పాఠశాల నుండి కూడా ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు ప్రైవేట్ విద్యార్థులుగా పంపరాదు.
21. ఉపవిద్యాశాఖాధికారులు, మండలవిద్యాశాఖాధికారులు, అర్బన్‌విద్యాశాఖాధికారులు మరియు డి.సి.ఇ.బి. సభ్యులు తమ పరిధిలో గల ఫార్మేటివ్ మరియు సమ్మేటివ్ పరీక్షల నిర్వహణ సమయంలో పాఠశాలలు తనిఖీ చేయవలెను.

**(వడ్లపట్ల మురళీకృష్ణ)**
**కార్యదర్శి, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ &**
**ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,**
**సత్రంపాడు, ఏలూరు మండలం - 534 007., ప॥గో॥జిల్లా**

**(సి.వి. రేణుక)**
**ఛైర్మన్, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, &**
**జిల్లా విద్యాశాఖాధికారి, ప॥గో॥జిల్లా,**
**ఏలూరు - 534 006.**